ABN ఆంధ్రజ్యోతి

Jun 12, 2020

# హెచ్‌సీయూకు 15వ స్థానం




- న్యాయ విభాగంలో నల్సార్ తృతీయ ర్యాంకు
- ఇంజనీరింగ్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు 8వ ర్యాంకు
- ఓవరాల్ ర్యాంకింగ్స్ ఐఐటీ మద్రాస్‌కు అగ్రస్థానం
- ఉన్నత విద్యా సంస్థలకు ర్యాంకులు ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ/ హైదరాబాద్ జూన్ 11 (ఆంధ్రజ్యోతి):** దేశంలోని ఉన్నత విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు ప్రకటించింది. జాబితాలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి 15వ స్థానం లభించింది. న్యాయ విభాగంలో నల్సార్ తృతీయ స్థానం పొందగా, ఇంజనీరింగ్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు 8వ, వరంగల్ నిట్‌కు 19వ ర్యాంకులు లభించాయి. ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ మద్రాస్ మొదటి స్థానంలో నిలిచింది. 'ఇండియా ర్యాంకింగ్స్ 2020' పేరుతో నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ రూపొందించిన ర్యాంకులను గురువారం కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ విడుదల చేశారు. జాతీయ స్థాయిలో... టాప్ 10 ర్యాంకింగ్స్‌లో మొదటి మూడు స్థానాలను ఐఐటీ-మద్రాస్, ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ-ఢిల్లీ దక్కించుకున్నాయి. టాప్ 10 ఉత్తమ విద్యాసంస్థల జాబితాలో ఏడు స్థానాలు ఐఐటీలకు స్థానం లభించింది. టాప్

బిజినెస్ స్కూళ్లలో  అహ్మదాబాద్, బెంగళూరు, కోల్‌కతా ఐఐఎంలు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. టాప్ యూనివర్సిటీల జాబితాలో మొదటి మూడు స్థానాల్లో ఐఐఎస్సీ బెంగళూరు, జేఎన్‌యూ, బనారస్ హిందూ యూనివర్సిటీ ఉన్నాయి. ఉత్తమ కాలేజీల కేటగిరీలో  మిరిందా కాలేజీ ప్రథమ స్థానంలో నిలవగా, ఆ తర్వాతి వరుసలో లేడీ శ్రీరామ్ కాలేజ్ ఫర్ విమెన్, హిందూ కాలేజ్, సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలు నిలిచాయి. టాప్-3 ఇంజనీరింగ్ కాలేజీల్లో మద్రాస్, ఢిల్లీ, బాంబే ఐఐటీలున్నాయి. ఫార్మసీ కేటగిరీల్లో జామియా హమ్‌దర్ద్(ఢిల్లీ), పంజాబ్ యూనివర్సిటీ(చండీగఢ్), ద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ రీసెర్చ్(మొహాలి) వరుస స్థానాలను సాధించాయి. ఇక మెడికల్ కాలేజీల విషయానికొస్తే ఎయిమ్స్ ఢిల్లీ మొదటి,  పీజీఐ చండీగఢ్, సీఎంసీ వెల్లూరు రెండు, మూడు స్థానాలు పొందాయి.

### 4 తెలంగాణ విద్యా సంస్థలు

టాప్ 100లో తెలంగాణలోని విద్యాసంస్థలు నాలుగు ఉన్నాయి. హెచ్‌సీయూ 15వ ర్యాంకు దక్కించుకోగా.. ఐఐటీ-హైదరాబా  17వ ర్యాంకు, వరంగల్ నిట్  46వ ర్యాంకు, ఉస్మానియా యూనివర్సిటీకి 53వ ర్యాంకు వచ్చింది. న్యాయ విభాగంలో నల్సార్ విశ్వవిద్యాలయం మూడో ర్యాంకు సాధించింది. వైద్య విద్య,  ఆర్కిటెక్చర్ విభాగాల్లో ప్రకటించిన ర్యాంకుల్లో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ కూడా లేదు.

### విభాగాల వారీగా విద్యా సంస్థల ర్యాంకులు..

### యూనివర్సిటీ విభాగం

హెచ్‌సీయూ - 6వ ర్యాంకు (61.70 స్కోర్)  ఓయూ - 29వ ర్యాంకు (51.15 స్కోర్)  ట్రిపుల్ ఐటీ, హైదరాబాద్ - 78వ ర్యాంకు (41.69 స్కోర్)

# ఇంజనీరింగ్ విభాగం

ఐఐటీ, హైదరాబాద్ -  8వ ర్యాంకు (66.44 స్కోర్)  నిట్, వరంగల్ -  19వ ర్యాంకు (57.76 స్కోర్)

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హైదరాబాద్ - 43వ ర్యాంకు (49.45 స్కోర్)  జేఎన్‌టీయూ, హైదరాబాద్ - 57వ ర్యాంకు (44.97 స్కోర్)  ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్  88వ ర్యాంకు (38.43

స్కోర్), అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ (180వ ర్యాంకు)